## టీడీపీలో చేరిన వైసీపీ ముఖ్యనాయకులు



అగ్ని న్యూస్, అర్ధవీడు:మండలంలో తెలుగుదేశం పార్టీలోకి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. శుక్రవారం ఉదయం గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్చార్జ్ అశోక్ రెడ్డి సమక్షంలో మండలంలోని పెద్ద కందుకూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చేగిరెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 60 కుటుంబాలు వైకాపాను వీడి టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి టిడిపి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో అర్ధవీడు మండలంలో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అశోక్ రెడ్డి గారికి అత్యధిక మెజార్టీ తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నే వేడి తెలుగుదేశం పార్టీలో చేరిన ముఖ్య నాయకులు మరియు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.


# RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844

మార్చి : 23 శనివారం సంపుటి : 29 సంచిక : 62


## వైకాపా గూటికి చేరిన టీడీపీ వర్గీయులు



అగ్నిన్యూస్, బేస్తవారిపేట: మండలంలోని బసినేపల్లి పంచాయతీలోని 25 కుటుంబాలు టిడిపిని వీడి వైఎస్ఆర్సిపిలో చేరారు. వీరందరికీ గిద్దలూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ కుందురు నాగార్జున రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కెపి నాగార్జునరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు సక్రమంగా కొనసాగేందుకు, పేద ప్రజల ముఖాల్లో సంతోషాలు వెల్లివిరిసేందుకు జగనన్న మరోసారి ముఖ్యమంత్రి కావాలన్నారు. ప్రతి ఓటు చాలా ముఖ్యమని, ప్రతి సీటు వైకాపా ఖాతాలో పడేలా పనిచేయాలని ఆకాంక్షించారు. కొత్తగా పార్టీలో చేరినవారికి సముచిత స్థానం ఉంటుందని బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంభం మాజీ శాసనసభ్యులు శ్రీనివాస్ రెడ్డి, బేస్తవారపేట మండల పరిషత్ అధ్యక్షులు ఓసూరరెడ్డి,జడ్పీటిసి సభ్యులు వెంకటరాజు, మండల కన్వీనర్ కొండ రఘునాథరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ శర్మ, సర్పంచులు,ఎంపీటీసీలు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నామినేషన్ ఏర్పాట్లపై పరిశీలన



అగ్నిన్యూస్,మార్కాపురం : ఏప్రిల్ 18 నుంచి జరిగే నామినేషన్ల ఏర్పాట్లపై మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ,ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాహుల్ మీనా శుక్రవారం సాయంత్రం ట్రయల్ నిర్వహించారు. వచ్చేనెల 18న అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలను నోటిఫికేషన్ విడుదల కానుంది. వచ్చే నెల 25 వరకూ నామినేషన్లను స్వీకరిస్తారు. దీనితో సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణ, ఆఫీసు లోపల,ప్రాంగణం బయట చేయాల్సిన ఏర్పాట్లపై ఆయన రెవిన్యూ అధికారులతో చర్చించారు. నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేకంగా బారికేడ్లు ఏర్పాటు చేయడం, దీనితోపాటు బందోబస్తు చర్యలు,ప్రత్యేక అధికారుల నియామకం తదితర అంశాలపై ఆయన రెవిన్యూ అధికారులతో చర్చించారు. ఈయన వెంట తహశీల్దార్ రవికుమార్, సబ్ కలెక్టర్ ఏఓ చంద్రశేఖర్, సిబ్బంది ఉన్నారు.

# ఎల్లవేళలా అందుబాటులో ఉంటా... నన్ను ఆశీర్వదించండి

### 27వ వార్డులో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మార్కాపురం వైసీపీ అభ్యర్థి అన్నా

### ఎమ్మెల్యే అన్నాకు ఘనస్వాగతం పలుకుతున్న జనం





అగ్నిన్యూస్, మార్కాపురం : ప్రజా సేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చానని, మార్కాపురం నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, రాబోయే ఎన్నికల్లో ఆశీర్వదించమని మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సిపి అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. శుక్రవారం మార్కాపురం పట్టణంలోని 27వ వార్డులోని కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి ప్రచార కార్యక్రమం ప్రారంభించి ఎల్ఐసి ఆఫీస్ ఏరియా లోని పలు వీధుల్లో ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం చేసిన మంచి పనులను వివరించి రేపు జరగబోయే ఎన్నికల్లో ఆశీర్వదించాలని అభ్యర్థించారు. మార్కాపురం అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న మీ అన్నా రాంబాబును, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి వేయించి గెలిపించాలన్నారు. ముందుగా వైసీపీ నాయకులు, పలువురు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఎమ్మెల్యే అన్నాను ఘనంగా సత్కరించి

(మిగతా 2వ పేజీలో)

# వైసిపి తలుపులు తెరిస్తే టిడిపి ఖాళీ



### బీజేపి నేత సింగాప్రసాద్ ఆధ్వర్యంలో 50 కుటుంభాలు

### తెలుగుదేశం పార్టీని వీడి 250 కుటుంభాలు వైసిపి తీర్థం

అగ్నిన్యూస్, యర్రగొండపాలెం : కుల మత బేధాలు,పార్టీల తేడాలు చూడకుండా అందరికి మంచి చేసిన ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమని,ప్రతిగడపకు సంక్షేమ పథకాలు అందించిన జగనన్నను ముఖ్యమంత్రిని చేసేందుకు నేడు టిడిపి,బిజేపి పార్టీల నుండి వైసిపిలో చేరుతున్నారని,పొత్తుల తెలుగుదేశం పార్టీని ఓడించేందుకు వైసిపి బలగం సిద్ధంగా ఉందని యర్రగొండపాలెం వైసిపి అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు.శుక్రవారం బిజేపి నియోజకవర్గ ఇన్ చార్జీ సింగా ప్రసాద్ ఆపార్టీకి రాజీనామా చేసి, 50 కుటుంబాలతో తాటిపర్తి సమక్షంలో వైసిపిలో చేరారు.అలాగే నియోజకవర్గంలోని వీరబద్రపురం,బొమ్మలపురం,,పుల్లలచెరువు మండలం,కవలకుంట్ల,చెన్నరాయునిపల్లి,ఇతర గ్రామాలనుండి భారిగా 250 కుటుంభాలు తెలుగుదేశం పార్టీని వీడి వైసిపిలో

(మిగతా 2వ పేజీలో)

# బీసీ సోదరులకు 45 సంవత్సరాలకే పెన్షన్

### టీడీపీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి



అగ్నిన్యూస్, తర్లుపాడు : తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీసీ సోదరులకు 45 సంవత్సరాలకే ఫించన్ ఇస్తామని మార్కాపురం టీడీపీ కూటమి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని నాగెళ్ళముడిపి గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారకార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో రాక్షస పాలనకు చరమగీతం పాడాలని, అపుడే మన రాష్ట్రం అభివృద్ధికి నోచుకుంటుందని తెలిపారు. టీడీపీ,జనసేన,బీజేపీ కూటమి అధికారంలోకి వస్తుందని పలు సర్వేలు చెపుతున్నాయని కందుల పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో మార్కాపురం నుండి టీడీపీ తరపున పోటీ చేస్తున్న తనకు మీ ఆదరాభిమానాలు కావాలని, ఆశీస్సులు ఇవ్వాలని ఆకాంక్షించారు. టీడీపీ అధికారంలోకి వస్తే మార్కాపురం జిల్లా ఏర్పాటు, వెలుగొండ ప్రాజెక్టును పూర్తిచేయడం వెంటనే జరిగిపోతాయని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు ఉడుముల చిన్నపరెడ్డి, కంచర్ల కాశయ్య, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లవేళలా అందుబాటులో ఉంటా..

స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ నవరత్నాల హామీలను 100 శాతం నెరవేర్చిన సీఎం జగనన్న ప్రభుత్వాన్ని ప్రజలు పెద్ద సంఖ్యలో ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి వైఎస్ జగనన్న ను సీఎంగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. టీడీపీ నేతలు, ఎల్లోమీడియా చేసే అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మకుండా వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వేయించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ ఛైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైస్ ఛైర్మన్,పట్టణ పార్టీ అధ్యక్షులు ఇస్మాయిల్, కౌన్సిలర్లు బుశ్శెట్టి నాగేశ్వరరావు, దూదేకుల ప్రసాద్, బుర్రి కాటమయ్య, కో ఆప్షన్ మెంబర్ గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, నాయకులు కరింబాషా, మౌలాలి, పత్తి కృష్ణ, వెంకటరెడ్డి, కాశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు



## ఎస్ఐ పులి రాజేష్


అగ్ని న్యూస్, కంభం: శుక్రవారం నుండి ఐపిఎల్ క్రికెట్ ప్రారంభం అయింది. ఈ ఐపిఎల్ సందర్భంగా పలువురు బెట్టింగ్ రాజాలు బెట్టింగ్ నిర్వహిస్తారని భావించిన కంభం ఎస్సై పులి రాజేష్ స్పందించారు. ఈ సందర్భంగా పులి రాజేష్ మాట్లాడుతూ గతంలో బెట్టింగ్ నిర్వహిస్తూ పట్టుబడిన వారెవరైనా ఉంటే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. అంతేకాక బెట్టింగ్ నిర్వహిస్తారని అనుమానిత ప్రాంతాలలో కూడా పోలీస్ నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలానే యువత క్రికెట్ బెట్టింగ్ మాయలో పడవద్దని కోరారు. బెట్టింగ్ కూడా అత్యంత ప్రమాదకర జూదం లాంటిదని, ఇలాంటి బెట్టింగ్ లు చేసినా, ప్రేరేపించినా తీవ్ర నేరంగా పరిగణిస్తామని అన్నారు. వినోదం కొరకు ఆడే ఆటను వినోదముగానే చూడాలనీ, అంతే కాని ఇలాంటి వాటిలో ఇరుక్కొని యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. క్రికెట్ బెట్టింగ్, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బిజెపి కుటిల నీతికి ప్రజలే బుద్ధి చెబుతారు

## ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అక్రమ అరెస్టుపై ఆప్ నిరసన




అగ్నిన్యూస్,మార్కాపురం: బిజెపి కుటిల నీతికి ప్రజలే బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, ప్రధాని నరేంద్ర మోడీ నియంతల పాలిస్తూ రాజ్యాంగాన్ని కాలరాస్తూ ప్రజాస్వామ్యానికే తూట్లు పొడుస్తున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు వి.సుదర్శన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీ ముఖ్యమంత్రి ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అక్రమ అరెస్టును నిరసిస్తూ శుక్రవారం కోర్టు సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ రాజకీయ కుట్రలో భాగంగా అరవింద్ కేజ్రీవాల్ ను అరెస్టు చేశారని, కేజ్రీవాల్ ను, ఆమ్ ఆద్మీ పార్టీని చూసి బి.జె.పి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భయపడుతున్నారని అన్నారు. గత రెండు సంవత్సరముల నుండి ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులను ఎన్నికల సమయంలోనే అరెస్టు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇటీవల కాలంలో ఎలక్టోరల్ బాండ్ల ద్వారా అక్రమాలకు పాల్పడిన బి.జె.పి. ప్రభుత్వ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి, దాని నుండి ప్రజలను మరల్చడానికి ఈ అరెస్టు జరిగిందని అన్నారు. ఢిల్లీ ప్రజలకు సుపరిపాలనను అందిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల చేత ఎన్నుకోబడిన ముఖ్యమంత్రిని అరెస్టు చేసి ఏమి సాధించలేరని ఎద్దేవ చేశారు. గత రెండు మాసముల క్రిందట చండీగఢ్ మేయర్ ఎన్నికలలో అక్రమాలకు పాల్పడిన బిజెపి ప్రభుత్వానికి సుప్రీంకోర్టు బుద్ధి చెప్పిందని అయిన బిజెపి ప్రభుత్వానికి బుద్ధి రాలేదని అన్నారు. పది సంవత్సరాల కాలం నుండి వివిధ రాష్ట్రాలలో ప్రజా ప్రభుత్వాలను క్రూలదోసి అక్రమంగా బిజెపి పాలిస్తుందని దానికి ఇక కాలం చెల్లిందని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో దేశవ్యాప్తంగా బిజెపి కుటిల బుద్ధికి ప్రజలు చెంపపెట్టు తీర్పును ఇవ్వనున్నారని అన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన అరవింద్ కేజ్రీవాల్ ను విడుదల చేయాలని లేకపోతే దేశవ్యాప్త ఉద్యమం చేపడతామని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు నల్లూరి రమణ, వేశపోగు శేఖర్, వి.రాజు తదితరులు పాల్గొన్నారు.



# వైసిపి తలుపులు తెరిస్తే టిడిపి ఖాళి

చేరారు. ఈ సందర్భంగా తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతు ,నేడు రాష్ట్రంలో తోడేళ్ళగుంపు పొత్తుల ఎత్తులతో ఎన్నికలకు వస్తున్నాయని వారిని ప్రజలు నమ్మే పరిస్దితిలో లేరని అన్నారు. జగనన్న ప్రభుత్వం మంచి జరిగి ఉంటేనే ,మేలు జరిగి ఉంటేనే,సంక్షేమ పథకాలు అంది ఉంటేనే ,మాపార్టీకి ఓటువేయండి అంటు అడుగుతుందని ఇది కదా నిబద్దత,గుండె నిబ్బరమని అన్నారు. యర్రగోండపాలెం నియోజకవర్గంలో అభివృద్ధిని చూసారు,సంక్షేమ పథకాల అమలును చూసారని,అందుకే తెగులు పట్టిన తెలుగుదేశం పార్టి జెండాను మడతపెట్టి పారేసి, జగనన్న జెండా ఎగురవేసేందుకు వైసిపిలో చేరుతున్నారని, వైసిపిలో చేరిన వారికి సముచిత స్దానం ఉంటుందని తెలిపారు. పుల్లచెరువు మండలంలో ఓ ఇద్దరిని ఆశలు రేపి మాయమాటలు చెప్పి టిడిపిలో చేర్చుకుని సంభరపడుతుందని,వైసిపి తలుపులు తెరిస్తే టిడిపి బిచానా ఖాళి అవుతుందని,ఇప్పటికే సగానికి పైగ తెలుగుదేశంపార్టి కార్యకర్తలు,నాయకులు బైబై టిడిపి అంటు సైకిల్ ను వదిలివచ్చారన్నారు. జగనన్నను గెలిపించేందుకు,యర్రగోండపాలెం మరో పులివెందుల అని రుజువు చేసేందుకు అందరు కలసికట్టుగా శ్రమిద్దామని తాటిపర్తి అన్నారు. అభివృద్ధే జగనన్న అజెండా అని ,ఆ అభివృద్ధి ప్రతి ఇంటికి అందాలని కోరుకునే వైసిపిని ప్రజలు ఆదరిస్తున్నారని,నేడు వైసిపిలో చేరిన వారందరికి పార్టిలో సముచిత స్దానం ఉంటుందని అన్నారు. నియోజకవర్గంలో వేల సంఖ్యలో చేరికలు జరగబోతున్నాయని ,జగనన్న జెండా ప్రభంజనాన్ని అందరు చూడబోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు వెన్న హనుమారెడ్డి,మార్కెట్ యార్డు ఛైర్మేన్ సింగారెడ్డిపోలిరెడ్డి,మాజి జడ్పిటిసి అమ్మిరెడ్డి రామిరెడ్డి,జడ్పిటిసిలు చేదూరి విజయబాస్కర్ మాకం జాన్ పాల్ ,యంపిపి దొంతాకిరణ్ గౌడ్,సర్పంచ్ అరుణాబాయి,కోటిరెడ్డి,మండల సచివాలయ కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా,సరళాదేవి,చెన్నయ్య తదితలులు పాల్గోన్నారు.

# టిడిపి నుండి వైసిపి కి 50 కుటుంబాలు



అగ్ని న్యూస్, గిద్దలూరు: మండలంలోని కొంగలవీడు పంచాయతీలో రాజారెడ్డి( రేషన్ డీలర్), వెంకట రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నుంచి పలువురు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. కొంగలువీడు మాజీ ఎంపిటిసి పోలా సుంకన్న తరపున 50 కుటుంబాలు వైసిపి లో చేరాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కెపినాగార్జునరెడ్డి విజయానికి కృషిచేస్తామన్నారు.

# ముస్లిం సోదరులకు కందుల ఆత్మీయ పలకరింపు



అగ్ని న్యూస్, మార్కాపురం: పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలు ఆచరిస్తున్న ముస్లిం సోదరులను మార్కాపురం పట్టణంలో 21 వార్డులో ఇస్లాంపేట మసీదు వద్ద మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో మీరంతా తనకు అండగా ఉండాలని ఆకాంక్షించారు. ముస్లిం మైనార్టీల రక్షణ కోసం తాను ఎపుడు ముందుంటానని హామి ఇచ్చారు. కార్యక్రమంలో మౌలాలి, గఫార్, ఖాన్,పఠాన్ ఇబ్రహీం పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక ఎన్డీఏ కూటమిని ఓడించండి

## ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం-ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి పిలుపు




అగ్ని న్యూస్, మార్కాపురం: ప్రజావ్యతిరేక విధానాలే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న ఎన్ డి ఏ కూటమిని వచ్చే ఎన్నికల్లో ఘోరంగా ఓడించాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. నియోజకవర్గ ఏఐటీయూసీ విస్తృతస్థాయి సమావేశం శుక్రవారం ఉదయం నియోజకవర్గ సిపిఐ సెక్రెటరీ అందే నాసరయ్య అధ్యక్షతన స్థానిక పూల సుబ్బయ్య శాంతి భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రావులపల్లి మాట్లాడుతూ దేశ ప్రజలకు విశిష్టమైన సేవలను అందిస్తున్న రైల్వేలు, పౌర విమానయాన శాఖ, నౌకాశ్రయాలు, ఎల్ఐసి, హిందుస్థాన్ పెట్రోల్ కెమికల్స్, పోస్టల్ డిపార్ట్మెంట్, బిఎస్ఎన్ఎల్ తదితర లక్షల కోట్ల రూపాయలు విలువ చేసే జాతి సంపదను మోడీ ప్రభుత్వం నష్టాల బాట చూపుతూ కారు చౌకగా అంబానీ ఆధాని తదితర పారిశ్రామిక దిగ్గజాలకు దోచిపెడుతుందని తీవ్రంగా విమర్శించారు. జాతి సంపదను విచ్చిన్నం చేసే హక్కు ఈ మోడీ ప్రభుత్వానికి ఎవరు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా మూసివేస్తూ వెళ్తున్నారని విమర్శించారు. దీని ఫలితంగా ఆయా పరిశ్రమల్లో పనిచేసే కోట్లాది మంది కార్మికులు ఉపాధి అవకాశాలు కోల్పోయి బజారున పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వస్తే నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తానని పదేపదే చెప్పిన ఎన్ డి ఏ అధికార అనంతరం ఏ ఒక్క నిరుద్యోగికి ఉద్యోగ అవకాశాలు ఇవ్వకపోగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను ఊడగొట్టే పరిస్థితికి తీసుకుని రావడం జరిగిందని విమర్శించారు.

రాష్ట్ర ప్రజల పోరాట ఫలితంగా నిర్మించుకున్న విశాఖ స్టీల్ ప్లాంటును కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతుందని విమర్శించారు.

ముఖ్యంగా గత ఏడు దశాబ్దాల కాలంలో ఎన్నడూ లేని విధంగా కార్మిక హక్కులకు భంగం కలిగించే విధంగా మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలలో భారీ మార్పులు తీసుకొచ్చిందని, దీంతో కార్మికులకు ఉపాధి, ఉద్యోగ భద్రత కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. మన రాష్ట్రంలో స్టీల్ ప్లాంట్, రామయ్య పట్నం, కృష్ణపట్నం పోర్టుల తో పాటు దేశ సంపదలైన బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి, రైల్వేలు, పౌర విమానయాన తదితర సంస్థలను కాపాడుకోవడానికి పార్టీలకు, వర్గాలు రహితంగా పెద్ద ఎత్తున పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. అదే సందర్భంలో వచ్చే ఎన్నికల్లో మత సామరస్యాన్ని లౌకికవాదాన్ని, ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు, అలాగే ప్రభుత్వ రంగ సంస్థలను దక్కించుకునేందుకు వామ పక్ష పార్టీలు భాగస్వామిగా ఉన్న ఇండియా కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ కార్మికులకు ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత పారిశ్రామిక రంగం పూర్తిగా సంక్షోభంలోకి కురుకుపోయిందని, దీని ఫలితంగా అవి మూతపడడంతో అందులో పని చేస్తున్న లక్షలాది మంది కార్మికులు దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సభకు అధ్యక్షత వహించిన నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి అందే నాసరయ్య మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో కార్మికులు,సామాన్య ప్రజలు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

అన్ని రకాల ధరలను తగ్గిస్తామని చెప్పిన జగన్ అధికారం అనంతరం ఆకాశాన్నంటే విధంగా నిత్యావసర వస్తువుల ధరలతో పాటు ఇసుక, సిమెంటు గణనీయంగా పెరిగిపోయాయని ఆందోళన చేశారు. రాష్ట్రంలో ఇసుక, మద్యం మాఫియా నడుస్తుందని విమర్శించారు. పశ్చిమ ప్రాంత ప్రజల ఆశాజ్యోతి అయిన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేయడం అత్యంత దారుణమని విమర్శించారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన ముంపు గ్రామ బాధితులకు నష్టపరిహారం అందించకుండా జాతికి ఏలా అంకితం చేస్తారని అందే నాసరయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన ఆహుతులను జిల్లా ఎఐటియుసి సెక్రెటరీ ఎస్.కె కాసిం ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఏఐటియుసి అధ్యక్షులు ఏలూరి వెంకటరెడ్డి, పట్టణ సిపిఐ కార్యదర్శి చిత్తారి పెద్దన్న, ఏఐటీయూసీ నాయకులు డి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.






## అన్నివర్గాల ప్రజల ఆర్థిక,సామాజిక అభివృద్ధి

### కాంగ్రెస్ లక్ష్యం - మెడబలిమి వెంకటేశ్వరరావు



అగ్ని న్యూస్,దోర్నాల: నరేంద్రమోడి పాలనలో పదేళ్లు,జగన్ పాలనలో ఐదేళ్ళు కుదేలైన దేశ ప్రజలు మార్పు కోరుకొంటున్నారని, రాహుల్ గాంధీ నాయకత్వంలో పెను మార్పులకు శ్రీకారం చుట్టబోతుందని, ఏపిసిసి సభ్యులు యర్రగొండపాలెం కాంగ్రెస్ పార్టి నియోజకవర్గ ఇన్చార్జి మెడబలిమి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం దోర్నాల మండలంలోని బొమ్మలాపురం తమ్మడపల్లి, చెంచు గూడేలను సందర్శించి గిరిజనుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాంగ్రెస్ మేనిఫెస్టోను వివరించారు.ఈ నేపథ్యంలో అనేకమంది గిరిజనులు తమ గోడు వెళ్ళబోస్తూ గత పదేళ్లుగా కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే నాయకులు వస్తున్నారే తప్ప తమ బాగుగోలు గాని,కనీస మౌలిక వసతులు గాని పట్టించుకున్న నాధుడే లేడని,తమకు ఉంటానికి ఇల్లు,త్రాగటానికి నీరు లేక ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నామని వాపోయారు.ఈసారి ఎన్నికల్లో ఎవరికి ఓటు వెయ్యమని,తిరిగి అడవుల్లోకే వెళ్ళిపోతామంటూ, నాయకులను నమ్మి మోసపోయామని వారిని నమ్మడం కన్నా అడవి తల్లిని నమ్ముకోవడం మేలని గోడు వెళ్ళ బోసుకున్నారు.ఇందిరమ్మ పరిపాలనలో ఉంటానికి ఇల్లు, తినడానికి తిండి దొరికేవని ఇప్పుడు బతుకే దుర్భరమయిందని కనీసం మేము జనాభా లిస్టులో ఉన్నామా లేమా అనే విధంగా ఓటు కార్డులు కూడా లేవని అడిగితే పట్టించుకున్న నాధుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేసారు.వారి గోడు విని స్పందించిన మెడబలిమి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గడిచిన పదేళ్లల్లో రాష్ట్రం లో ఎటువంటి అభివృద్ధి జరగలేదని ఓట్ల కోసం పలు హామీలు ఇచ్చి గెలిచాక మొఖం చాటేసారని ఎస్సీ ఎస్టీలను ఓటు బ్యాంక్ గానే చూశారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు చేశారు.రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని కూడు,గూడు,గుడ్డ,విధ్య,వైద్యం,పేదలకు అందుబాటులో ఉండే విధంగా వారి దరి చేరుస్తామని భరోసా ఇచ్చారు. రోబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని గెలిపిస్తే అన్ని విధాల సౌకర్యాలు కల్పిస్తామని పేదరిక నిర్మూలనకు పాటుపడతామని హామి ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ పాలనలో దేశ ప్రజలకు న్యాయం జరుగుతుందని అందుకు హస్తం గుర్తుకు ఓటేసి దేశ భవిష్యత్తు మార్చాల్సిన బాధ్యత మన అందరి చేతుల్లోనే ఉంది కాబట్టి రాహుల్ గాంధీని ప్రధానిని చేయటమే మన ముందున్న ఏకైక లక్ష్యమని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## కంభం పట్టణంలో పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్



అగ్ని న్యూస్, కంభం: పట్టణ పరిధిలో శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు కందులాపురం సెంటర్ నుండి ఆర్టీసీ బస్టాండ్ మీదుగా చౌక్ సెంటర్ నుండి కంభం పోలీస్ స్టేషన్ వరకు కేంద్ర సాయుధ బలగాలతో ఏపీలో ఎన్నికల సందర్భంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా ప్రజలకు తెలియపరచడం ఎన్నికల సమయంలో గొడవలకు దారి తీసే వారిపై కఠిన శిక్షలు ఉంటాయని ఈ సందర్భంగా వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ డిఎస్పి షాబాద్ అహ్మద్, సీఐ రామకోటయ్య, ఎస్సై పులి రాజేష్ లు పాల్గొన్నారు.

## దామచర్ల ఆధ్వర్యంలో టిడిపిలో చేరికలు



అగ్ని న్యూస్,ఒంగోలు: నగరంలోని 16వ డివిజన్ నందు అగ్రహారం కి చెందిన వైసీపీ నాయకులు వీసం రవి కుమార్, ఇట్టా శ్రీను,జగన్నాధం నాని,ఇట్టా రాంబాబు,పరిసిపోగు సురేష్ లు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ ఆధ్వర్యంలో టీడీపీ లోకి చేరారు. వారితో పాటు వారి కుటుంబ సభ్యులు అనుచరులు 50 మందికీ జనార్దన్ కండవాలు కప్పి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో బండారు మదన్,డివిజన్ అధ్యక్షులు ఉంగరాల రవణయ్య, గోలగమూడి వెంకటేశ్వర్లు, రాపూరి శ్రీను, మాదాసు చంద్ర, కడియం ఏకాంబరం,డివిజన్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయానికి నాయకులు,కార్యకర్తలు కృషిచేయాలని జనార్ధన్ కోరారు.

## మాజీ జడ్పీటీసీ జాకీర్ అధ్వర్యంలో ఇఫ్తార్ విందు..పాల్గొన్న ఎమ్మెల్యేలు




అగ్ని న్యూస్, కంభం: శాంతికి, పవిత్రమైన ప్రేమకు, సహనానికి ప్రతీక రంజాన్ మాసమని ఎమ్మెల్యేలు కేపి నాగార్జునరెడ్డి,అన్నా రాంబాబు, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ షంషీర్ అలీబేగ్ లు అన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా శుక్రవారం సాయంత్రం పట్టణంలో వైసిపి మైనారిటీ నాయకులు మాజీ జడ్పీటిసి జాకీర్,వారి సోదరుల అధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు కెపి, అన్నా లు మాట్లాడుతూ ఇస్లాం అనేది ఒక మతం కాదని, అది విశ్వ మానవాళి మనుగడకు అవసరమైన ఒక స్వచ్ఛమైన జీవన విధానం అని అన్నారు. ప్రతి ఒక్కరూ ఎదుటివారిని ప్రేమిస్తూ ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకుంటూ సమాజంలో ఐక్యంగా మెలగాలని వారు ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి బ్రిలియంట్ కమ్యూనిటీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి ఎల్ పి యాదవ్, ఏఎంసి డైరెక్టర్ డాక్టర్ సయ్యద్ మక్బూల్ బాష లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అన్నాకు మద్దతు తెలిపిన నవ్యాంధ్ర టూవీలర్ మెకానిక్ లు



అగ్ని న్యూస్, మార్కాపురం: పట్టణానికి చెందిన నవ్యాంధ్ర టూవీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మార్కాపురం నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు ను మర్యాద పూర్వకంగా కలిశారు. శుక్రవారం మార్కాపురం లోని జవహర్ నగర్ లోని ఎమ్మెల్యే అన్నా నివాసంలో మెకానిక్ సభ్యులు ఎమ్మెల్యే అన్నా ను కలిసి ఘనంగా సన్మానించి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి, ఎమ్మెల్యే అన్నా విజయానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో మార్కాపురం నవ్యాంధ్ర టూవీలర్ మెకానిక్ సభ్యులు పాల్గొన్నారు.





అగ్ని పత్రికలో ప్రకటనల కోసం సంప్రదించండి.. 9441533080

# పట్టుతప్పితే పరలోకమే.. ..అదమరిస్తే అంతులేని లోకాలకే



అగ్ని న్యూస్,పొదిలి: పట్టణంలో పదవతరగతి పరిక్షలు జరుగుతున్న కేంద్రాల్లో మధ్యాహ్నం పూట పాఠశాలలు నడుపుతున్నారు. విద్యార్థులకు ఆర్టిసి బస్సులు అనుకులంగా లేక పోవడంతో ఆటోలో అత్యంత ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. బ్రేక్ ఇన్స్పెక్టర్ వారు పండగకో పబ్బానికొ వచ్చి తూ తూ మంత్రంగా కేసులు రాస్తుంటారు. అధికారుల అలసత్వంతో విద్యార్థులు త్వరగా ఇంటికి వెళ్ళాలన్న ఆతృతతో పొదిలి నుంచి మార్కాపురం వైపు వెళు_న్న , దారిలోని గ్రామాల్లోని పిల్లలు ఆటోలలో ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదాలు జరిగిన తరువాత బాధపడే కంటే ప్రమాదాలు జరగక ముందే జాగ్రత్త పడవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## ప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధం




అగ్ని న్యూస్,పెద్దారవీడు: ప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధమని ఏపీడీ నిర్మలదేవి తెలిపారు. మండలం కేంద్రంలో శుక్రవారం ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ పి డి మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదై, ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో మంచి వ్యక్తులను ఎన్నుకునేందుకు ఓటు ఆయుధమని పేర్కొన్నారు. ర్యాలీలో ఎంపీడీవో రాజ్ కుమార్, ఏపీఒ మంత్రు నాయక్, టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్, అసిస్టెంట్లు, యూత్ పాల్గొన్నారు.

## సొంత గూటికి చేరుకున్న మాజీ ఎంపీటీసీ పోలా సుంకన్న



అగ్ని న్యూస్, గిద్దలూరు:గిద్దలూరు మండలం, కొంగలవీడు మాజీ ఎంపీటీసీ సభ్యుడు పోలా సుంకన్న సొంత గూటికి చేరుకున్నారు. గురువారం రాత్రి వైసీపీలో చేరిన సుంకన్న, తిరిగి శుక్రవారం ఉదయం గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్నారు.

## వాలంటీర్ వైకాపా కార్యకర్తగా మారిన వైనం



అగ్ని న్యూస్, తర్లుపాడు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ ని ఉల్లంఘిస్తూ వాలంటీర్లు వైకాపా కార్యకర్తలు లాగా మారి ప్రచార కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటున్నారు. పలుచోట్ల వాలంటీర్ల పై చర్యలు తీసుకున్నప్పటికీ అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. తర్లుపాడు మండలం తాడివారిపల్లి గ్రామంలో గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం నియోజవర్గ ఇన్చార్జి అన్నా రాంబాబు ఏర్పాటు చేసిన సమావేషానికి తాడివారిపల్లి గ్రామానికి చెందిన వాలంటీర్లు ఆవులమంద వెంకటేశ్వర్లు, జమ్ముల బాబు లు ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తూ వైకాపా కార్యకర్తల సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి వైకాపా నాయకులతోపాటు ప్రచార కార్యక్రమం చురుగ్గా నిర్వహించారు

## 6,7 వార్డులలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం



అగ్ని న్యూస్,పొదిలి: మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు కందుల విగ్నేష్ రెడ్డి, కందుల రోహిత్ రెడ్డి, పొదిలి పట్టణంలోని 6,7 వ వార్డులలో శుక్రవారం భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను పంపిణీ చేశారు. రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో అమలు చేయబోయే పథకాల గురించి వివరించారు. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ సందర్భంగా రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో అమలు చేయబోయే మ్యానిఫెస్టోలోని అంశాలైన ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలతో పాటు తల్లికి వందనం పథకం క్రింద ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి ఏడాదికి 15,000 రూపాయలను ఖాతాల్లో జమ చేస్తారని తెలిపారు. దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేయడమే గాక ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం,ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత మంచినీటి సరఫరా, అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం యువగళం నిధి కింద ప్రతి నిరుద్యోగికి నెలకు 3000 రూపాయలు బీసీలకు రక్షణ చట్టం తెచ్చి అన్ని విధాల వారికి అండగా నిలుస్తామని తెలిపారు. పూర్ టు రిచ్ పథకం ద్వారా పేదలను సంపన్నులుగా మార్చే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమలో 6,7 వ వార్డు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీటి వృధా భావి తరాలకు వ్యధ

అగ్నిన్యూస్, గిద్దలూరు: నీటిని వృధా చేస్తే భావి తరాలకు వ్యధ తప్పదని న్యాయవాదులు, పారాలీగల్ వాలంటీర్లు తెలిపారు. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని కుమ్మరాంకట్ట వీధిలో మండల న్యాయసేవాధికార సంస్థ, గిద్దలూరు వారు ప్యానల్ న్యాయవాధులచే న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ప్యానల్ న్యాయవాదులు అక్కడ ప్రజలకు నీరు వృధా చేయరాదని, భూగర్భజలాలు ఎలా వృద్ధి చేసుకోవాలో తెలియజేసారు. నీరు వృద్ధి చేయకపోతే భావితరాలవారికి చాలా ఇబ్బంది జరుగునని తెలియజేశారు. ఇతర చట్టాల గురించి కూడా న్యాయవాదులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బి.ప్రకాష్, డి.సిద్దయ్య, ఎం.రంగారెడ్డి, ఎమ్. పిచ్చయ్య యాదవ్, యస్.కె.ఫాజిల్, రైడర్ బాబు, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధనరావు కుమ్మరాంకట్ట ప్రజలు పాల్గొన్నారు.



Printed, Published and owned by K.V.Ramanarao APTEL 0548\01\1997 SV Printers Markapur. (K.Rama Krishna . 9441533080|8309890844)